# పంచగ్రంథము

## నాలుగవ పాఠము

## హింసాత్మకమైన లోకము

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ........ 1

సాహిత్య నిర్మాణము ........ 1

**ముందరి హింస మరియు నిరీక్షణ ........ 2**

కథనములు ........ 2

వంశావళులు ........ 3

**తరువాతి హింస మరియు నిరీక్షణ ........ 5**

దేవుని కుమారులు ........ 5

నెఫీలీయులు ........ 6

తరువాత ........ 8

వాస్తవిక అర్థము ........ 8

**సంబంధములు ........ 9**

ముందరి హింస మరియు నిరీక్షణ ........ 9

తరువాతి హింస మరియు నిరీక్షణ ........ 17

**అంతర్భావములు ........ 18**

ఆధునిక అనువర్తన ........ 19

**ఆరంభము ........ 19**

హింస ........ 19

విమోచన ........ 20

**కొనసాగింపు ........ 21**

కొనసాగు హింస ........ 22

కొనసాగు విశ్వాసము ........ 22

**నెరవేర్పు ........ 23**

హింసకు ముగింపు ........ 23

అంతిమ విమోచన ........ 23

ముగింపు ........ 24





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఉపోద్ఘాతం

చిన్న పిల్లలు అపాయకరమైన పరిస్థితులలోనికి భయపడకుండా వెళ్లుటను మీరు ఎప్పుడైనా గమనించారా? వారు ఏమి పట్టించుకోకుండా వీధి మధ్యలోనికి నడిచివెళ్తుంటారు. ఎలాంటి భద్రత లేకుండా వారు పదునైన కత్తులను పట్టుకుంటారు. మరికొన్నిసార్లు వారు తెలియని ప్రజల యొద్దకు వెళ్లి, వారి చేయి పట్టుకొని, వారితో నడచివెళ్లుట ఆరంభిస్తారు — వారు చేయగల హానిని గూర్చి అసలు ఆలోచన లేకుండా. అయితే, లోకము అనేక రకముల సమస్యలతో నిండియున్నదని పెద్దవారికి మాత్రం తెలుసు. ప్రకృతి వైపరీత్యాలు జీవితములను, ఆస్తిని నాశనం చేస్తాయి. రోగములు వేదనను కలిగిస్తాయి. యంత్రములు హాని కలిగిస్తాయి. కాని వీటన్నిటి కంటే ఘోరమైన అపాయములు ఇతర మనుష్యుల ద్వారా కలుగుతాయని మనకు తెలుసు. స్త్రీ పురుషులు తమ తోటి మనుష్యుల మీద శారీరక దాడి, హత్య మరియు యుద్ధము వంటి హింసాత్మకమైన కార్యములను తలపెడతారు. మనము మానవ చరిత్రను ఎరిగినవారమైతే, లేక ప్రస్తుత సన్నివేశముల మీద మనము ఆసక్తి చూపువారమైతే, మానవులు ఈ లోకమును హింసతో నింపివేశారు అను సత్యమును నిరాకరించుట అసాధ్యమవుతుంది.

ఈ పాఠమునకు మేము "హింసాత్మకమైన లోకము" అని పేరుపెట్టాము, మరియు మనము ఆది. 4:1-6:8ని చూడబోతున్నాము, ఇక్కడ మానవాళి పాపములో పడిపోయిన తరువాత లోకములో సంభవించిన సమస్యలు మరియు హింసను గూర్చి మోషే వర్ణించాడు. ఈ అధ్యాయములలో, మానవులు లోకమును హింసతో ఎలా నింపారో, మరియు దేవుడు ఈ సమస్యలకు ఎలా స్పందించాడో మోషే వర్ణించాడు. ఆదికాండము యొక్క ఈ భాగములోని మూడు విషయములను మనము పరీక్షిద్దాము: మొదటిగా, ఈ భాగము యొక్క సాహిత్య నిర్మాణమును చూద్దాము; రెండవదిగా, ఈ అధ్యాయముల యొక్క వాస్తవిక అర్థము మీద దృష్టిపెడదాము; మరియు మూడవదిగా, ఈ వాక్య భాగములను మన దినములకు అనువర్తించుటను గూర్చి క్రొత్త నిబంధన ఏమి బోధిస్తుందో చూద్దాము. మొదటిగా ఆది. 4:1-6:8 యొక్క సాహిత్య నిర్మాణమును చూద్దాము.

## సాహిత్య నిర్మాణము

ఆదికాండములోని ఈ అధ్యాయములు అనేక అంశములను గూర్చి మాట్లాడతాయి, మరియు వీటిలో కథనములు మరియు వంశావళులు కూడా ఉన్నాయి. ఇప్పుడు, ఈ క్లిష్టతలు అధ్యాయముల మధ్య పొందికలేదు అనే ఆలోచనను మనలో కలిగించవచ్చు. అయితే ఆదికాండములోని ఈ భాగమును మనము మరింత క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు, ఇది ఒకే ఉద్దేశ్యముతో చాలా జాగ్రత్తగా అమర్చబడిన సాహిత్య నిర్మాణము అని మనము చూడగలుగుతాము. ఆది. 4:1-6:8ని మనము పరిశీలించుచుండగా,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆదికాండములోని ఈ భాగము రెండు ముఖ్యమైన భాగములుగా విభాగించబడింది అని మనము చూస్తాము. మొదటి భాగము 4:1-5:32, మరియు దీనికి "ముందరి హింస మరియు నిరీక్షణ" అనే శీర్షికనిచ్చాము. రెండవ భాగము 6:1-8, మరియు దీనికి "తరువాతి హింస మరియు నిరీక్షణ" అనే శీర్షికనిచ్చాము.

## ముందరి హింస మరియు నిరీక్షణ

ఆదికాండము 4-5లో ఉన్న ముందరి హింస మరియు విమోచనా నిరీక్షణ నాలుగు భాగములుగా విభాగించబడింది, మరియు ఈ భాగములు రెండు భాగములు రెండు సమాంతర కథనములు మరియు వంశావళుల వర్గములను రూపొందిస్తాయి. 4:1-16లోని కథనము 4:25-26లో ఉన్న రెండవ కథనమునకు సమాంతరముగా ఉన్న కథనమును రూపొందిస్తుంది, మరియు 4:17-24లోని వంశావళి 5:1-32లో ఉన్న రెండవ వంశావళికి సమాంతరముగా ఉన్న వంశావళిని రూపొందిస్తుంది. ఈ అనుసంధాన కథనముల మధ్య ఉన్న అనుబంధములను విశ్లేషిస్తూ ఈ సాహిత్యములను మనము పరీక్షిద్దాము, తరువాత రెండు వంశావళులకు మధ్య ఉన్న సమాంతరతలను చూద్దాము.

### కథనములు

మొదటిగా, 4:1-6లో పాపియైన కయీనును గూర్చిన వృత్తాంతమును వ్రాస్తూ మోషే ఆరంభించాడు. ఇది కయీను ఈర్ష్యపడి కోపముతో తన సోదరుడైన హేబెలును హతమార్చిన సన్నివేశమును నమోదు చేసిన సుపరిచితమైన వాక్యభాగము. ఈ వాక్య భాగమును మరింత క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు, ఇది ఐదు నాటకీయమైన దశలుగా విభజించబడుతుంది అని స్పష్టమవుతుంది. ఈ వృత్తాంతము 1-2a వచనములలో కయీను హేబెలులు సామరస్యముగా జీవించుటతో ఆరంభమవుతుంది. అయినను, 16వ వచనములో కథనము ముగింపులోనికి ప్రవేశించే సరికి, మనము ఒక విభిన్నమైన పరిస్థితిని కనుగొంటాము. కయీను ఒంటరివాడై, మంచి నేల నుండి, తన కుటుంబము నుండి మరియు దేవుని విశేషమైన సన్నిధి నుండి బహిష్కరించబడ్డాడు.

2b-7 వచనములలో కనిపించు వృత్తాంతము యొక్క రెండవ దశ, కయీను హేబెలును హతమార్చునట్లు చేసిన సన్నివేశములను గూర్చి, ప్రత్యేకముగా వారిద్దరు దేవునికి అర్పించిన అర్పణల మధ్య ఉన్న వ్యత్యాసమును గూర్చి మాట్లాడుతుంది. సులువుగా చెబితే, దేవుడు హేబెలు అర్పణను స్వీకరించాడు, కాని కయీను అర్పణను తిరస్కరించాడు. కయీనును ఏలుబడి చేయుచున్న పాపము యొక్క శక్తిని గూర్చి కూడా దేవుడు కయీనును హెచ్చరించాడుగాని, అతడు ఖాతరు చేయలేదు. 8వ వచనములో ఉన్న ఈ కథనము యొక్క మూడవ భాగము ఈ వృత్తాంతమునకు మలుపుగా ఉన్నది. ఈ భాగములో, కయీను తన సహోదరుడైన హేబెలును హతమార్చాడు. కయీను హేబెలులు అర్పణలు అర్పించిన స్థలము నుండి పొలములోనికి తిరిగి వెళ్లారు, దేవుడు హెచ్చరించిన విధముగానే, పాపము కయీను మీద ఏలుబడి చేసి అతనిని మానవ చరిత్రలో మొదటి హంతకునిగా చేసింది. 9-15 వచనములలో ఉన్న ఈ కథనము యొక్క నాల్గవ భాగము దేవుడు కయీనుకు ఇచ్చిన శాపమును

గూర్చి మరియు భద్రతను గూర్చి వర్ణిస్తుంది. ఏదెను ప్రదేశము నుండి దూరముగా తరుముట ద్వారా దేవుడు కయీనును శపించాడు, కాని ఇతరుల దాడి నుండి కూడా ఆయన అతనిని భద్రపరచాడు.

కాబట్టి ఆదికాండము 4-5 అధ్యాయములు కయీను చేసిన ఘోర పాపమును గూర్చిన వృత్తాంతముతో ఆరంభమవుతుంది. అతడు పాపముతో ఎంతగా భ్రష్టుడయ్యాడంటే అతడు తన నీతిగల సోదరుడైన హేబెలును హతమార్చాడు, ఫలితంగా, దేవుని ఆశీర్వాదము ఉన్న స్థలము నుండి దూరముగా నివసించునట్లు అతడు త్రోలివేయబడ్డాడు.

ఆదికాండము 4-5 అధ్యాయముల యొక్క ఆరంభ కథనమును మనము చూశాము గనుక, ఈ అధ్యాయములలో కనిపించు రెండవ కథనము వైపుకు మనము చూడాలి, 4:25-26లోని అనుసంధాన వృత్తాంతము. ఈ వాక్యభాగము పాపియైన కయీను నుండి ఆదాము యొక్క మూడవ కుమారుడైన షేతు వైపుకు దృష్టిని మళ్ళిస్తుంది.

నీతిమంతుడైన షేతును గూర్చిన కథనము మూడు క్లుప్త దశలుగా విభాగించబడుతుంది. మొదటిగా, 4:25లో, హవ్వ షేతుకు జన్మనిచ్చింది. ఈ కథనములోని రెండవ దశ 4:26aలో కనిపిస్తుంది, అక్కడ షేతుకు కూడా ఎనోషు అను కుమారుడు పుట్టాడని మోషే నివేదించాడు. ఈ సన్నివేశమును గూర్చి ఎక్కువ వివరణ ఇవ్వబడలేదు, కాని ఎనోషు జననమును గూర్చిన ఈ నివేదిక తరువాత 4:26bలో మోషే మూడవ దశను ఇచ్చాడు, అక్కడ ఈ కుటుంబము యొక్క ఆత్మీయ స్వభావమును గూర్చి అతడు ఒక ప్రాముఖ్యమైన వ్యాఖ్యను చేశాడు. 4:26bలో మోషే ఈ మాటలను వ్రాశాడు:

> **అప్పుడు యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది (ఆది. 4:26b).**

సులువైన మాటలలో, షేతు ఎనోషులు దేవుని ప్రార్థించిన పురుషులైయున్నారు. పాపియైన కయీనుకు భిన్నముగా, వీరు దేవుని ఎదుట నీతిమంతులుగా ఉన్నారు, మరియు నమ్మకమైన ఆరాధన మరియు ప్రార్థన ద్వారా ఈ నీతిని వీరు కనుపరచారు.

### వంశావళులు

ఈ సమాంతర కథనముల మధ్య ఉన్న సామాన్య వ్యత్యాసములను దృష్టిలో ఉంచుకొని, 4-5 అధ్యాయములలో ఉన్న సమాంతర వంశావళులను మనము చూడవలసియున్నది. ఆదికాండము 4-5 అధ్యాయములలో ఉన్న వంశావళులు ఒక సామన్య భౌతిక వంశావళిని గూర్చిన అస్పష్టమైన నివేదికలుగా మాత్రమే కనిపించుచున్నాయి కాబట్టి, అనేకమంది వ్యాఖ్యాతలు వీటి యొక్క ప్రాముఖ్యతను నిర్లక్ష్యం చేస్తారు. అయినను, మోషే వ్రాసిన ప్రాచీన చరిత్రలోని ఈ భాగము తన ఉద్దేశ్యముల కొరకు ప్రాముఖ్యమైన సమాచారమును అందించింది అని వంశావళులను క్షుణ్ణంగా పరిశీలించుట ద్వారా బయలుపడుతుంది.

ఒక వైపున, మొదటి వంశావళి 4:17-24లో కయీను యొక్క పాపభరితమైన వంశపరంపరను నివేదిస్తుంది. ఈ వచనములలో, మోషే అనేకమంది కయీను వారసులను గూర్చి వ్రాశాడు మరియు పాపము ఈ కుటుంబమును అహంకారులైన, ప్రగల్భాలు పోవు, భయంకరులైన వంశముగా ఎలా చేసిందో విశ్లేషించాడు. రెండవ వంశావళి 5:1-32లో షేతు యొక్క నీతిగల వంశపరంపరను కలిగియున్నది. ఈ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేఖన భాగములో, మోషే షేతు కుటుంబములోని అనేక ప్రాముఖ్యమైన పేర్లను నమోదు చేశాడు. అయినను, కయీను వంశమునకు భిన్నముగా, ఈ కుటుంబము నీతిగా, నమ్మకముగా కొనసాగింది.

రెండు పట్టికలలో మోషే రెండు పేర్లను చేర్చాడు అని గమనించుట ద్వారా ఒక విధముగా మనము ఈ ఉద్దేశమును చూడవచ్చు. కయీను వంశావళి మరియు షేతు వంశపరంపర రెండింటిలోను హనోకు మరియు లెమెకు యొక్క పేర్లు ఉన్నాయి, మరియు మోషే ఈ పురుషుల మధ్య సంపూర్ణ వ్యత్యాసము చూపాడు. మొదటిగా హనోకు అను పేర్లు గల ఇద్దరు పురుషులను గూర్చి మోషే ఏమి చెప్పాడో చూడండి. ఒక వైపున, ఆది. 4:17లో కయీను వంశపువాడైన హనోకును గూర్చి మనము ఈ మాటలను చదువుతాము:

> **[కయీను] ఒక ఊరు కట్టించి ఆ ఊరికి తన కుమారుని పేరునుబట్టి హనోకను పేరు పెట్టెను (ఆది. 4:17).**

పట్టణమునకు హనోకను పేరుపెట్టుట ద్వారా కయీను మరియు అతని కుమారుడు తమను తాము బహుగా హెచ్చించుకొని గర్వించారు. షేతు వంశమునకు చెందిన హనోకును గూర్చి మోషే వ్రాసిన మాటలను గమనించినప్పుడు ఈ వ్యాఖ్య యొక్క ప్రాముఖ్యతను మనము చూడవచ్చు. 5:24లో, షేతు వంశపువాడైన హనోకును గూర్చి మోషే ఈ విధంగా వ్యాఖ్యానించాడు:

> **హనోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక అతడు లేకపోయెను (ఆది. 5:24).**

ఇక్కడ పాపియైన హనోకు మరియు నీతిమంతుడైన హనోకు మధ్య ఉన్న వ్యత్యాసము కంటే ఇద్దరు పురుషుల మధ్య మరిఎక్కువ వ్యత్యాసమును కనుగొనుట కష్టమే.

హనోకు అను పేర్లు గల పురుషుల మధ్య ఉన్న వ్యత్యాసముతో పాటుగా, మోషే కయీను వంశమువాడైన లెమెకును గూర్చి మరియు షేతు వంశపువాడైన లెమెకును గూర్చి కూడా ప్రస్తావించాడు. మరొకసారి, ఈ ఇద్దరు పురుషుల మధ్య బలమైన వ్యత్యాసములు కనిపిస్తాయి. ఒక వైపున, కయీను వంశమువాడైన లెమెకు భయంకరుడు. ఈ లెమెకు హంతకుడని, మరియు ఇతడు తాను చేసిన హత్యలను బట్టి గర్వించాడని ఆది. 4:23-24 నివేదిస్తుంది. దీనికి భిన్నంగా, షేతు వంశపువాడైన లెమెకును గూర్చి, లెమెకుకు కుమారుడు పుట్టినప్పుడు అతడు పలికిన మాటల ద్వారా 5:29లో మోషే నివేదించాడు.

> **[లెమెకు] – భూమిని యెహోవా శపించినందువలన కలిగిన మన చేతుల కష్టము విషయములోను మన పని విషయములోను ఇతడు మనకు నెమ్మది కలుగజేయుననుకొని అతనికి నోవహు అని పేరు పెట్టెను (ఆది. 5:29).**

బైబిలు కాలములో ఆనవాయితీని అనుసరించి, షేతు వంశపువాడైన లెమెకు తన దేవునికి ప్రార్థనగా తన కుమారుని యొక్క పేరు పెట్టి, ఆదాము హవ్వల దినములలో దేవుడు భూమిని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

శపించినప్పుడు ఆరంభమైన భయంకరమైన జీవన పరిస్థితుల నుండి తన కుమారుడైన నోవహు విమోచనను తెస్తాడు అనే నిరీక్షణను వెళ్ళబుచ్చాడు.

ఆదికాండము 4-5 అధ్యాయములు ముందరి హింస మరియు విమోచనా నిరీక్షణను గూర్చిన ఒక పద్ధతిని ఏ విధంగా తెలియపరచాయో చూశాము గనుక, ఆదికాండము 6:1-8లో కనిపించు హింస మరియు నిరీక్షణ యొక్క రెండవ సందర్భమును ఇప్పుడు చూడవలసియున్నది.

## తరువాతి హింస మరియు నిరీక్షణ

ఈ వచనములను మనము క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు, 6:1-8 మూడు దశలుగా విభజించబడతాయి అని స్పష్టమవుతుంది: మొదటిగా, 1-3 వచనములు "దేవుని కుమారులు" అను పాత్రలను గూర్చి మాట్లాడతాయి. రెండవదిగా, 4-7 వచనములు "నెఫీలీయులు" అను పాత్రల మీద దృష్టిపెడతాయి. ఈ రెండు దశలను అనుసరించి, 8వ వచనములో మోషే మరొక మాటను జోడించి విమోచనా నిరీక్షణ ఆధారపడియున్న నోవహును గూర్చి ప్రస్తావించాడు.

### దేవుని కుమారులు

ఈ వచనముల యొక్క రెండు ముఖ్యమైన దశలు భూమి మీద సంభవించిన భయంకరమైన సన్నివేశముల యొక్క వరుసను తెలియజేస్తాయి, తరువాత దేవుడు వీటికి ఎలా స్పందించాడో బయలుపరుస్తాయి. మొదటిగా 6:1-3లోని దేవుని కుమారుల వలన కలిగిన భయమును మరియు దేవుని ప్రతిస్పందనను చూద్దాము. దురదృష్టవశాత్తు, ఈ వచనములు ఆదికాండము పుస్తకమంతటిలో వ్యాఖ్యానించుటకు అత్యంత కఠినమైన వచనములుగా ఉన్నాయి. ఈ సంక్లిష్టత ముఖ్యముగా 2వ వచనమును గూర్చినది మరియు అక్కడ ఈ విధంగా చదువుతాము:

> దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కనివారని చూచి వారందరిలో తమకు మనస్సువచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిరి (ఆది. 6:2).

ఈ దేవుని కుమారులు మరియు నరుల కుమార్తెలు ఎవరో మోషే స్పష్టముగా వివరించలేదు. స్పష్టముగా, వీరు ఎవరో తన వాస్తవిక పాఠకులకు అర్థమవుతుంది అని అతడు ఊహించాడు. అయితే నిస్సందేహముగా వీరి గుర్తింపును కనుగొనుట ఆధునిక పాఠకులకు అసాధ్యమైన పని.

వ్యాఖ్యాన చరిత్రలో, మూడు యుక్తమైన గుర్తింపులు సూచించబడినవి. మొదటిగా, దేవుని కుమారులు షేతు వంశస్తులు కావచ్చు మరియు వారు కయీను వంశపు స్త్రీలను వివాహము చేసుకున్నారు. ఆదికాండము 4-5 అధ్యాయములలో కయీను మరియు షేతు వంశపువారి మధ్య చూపిన వ్యత్యాసము ఆధారంగా ఈ వ్యాఖ్యానమునకు కొంత విలువను ఇవ్వవచ్చు. రెండవ వ్యాఖ్య ప్రకారం దేవుని కుమారులు దేవదూతలు కావచ్చు, మరియు నరుల కుమార్తెలు సామాన్య మానవులు కావచ్చు. పాత నిబంధనలో యోబు 1:6 మరియు కీర్తనలు 29:1 వంటి వాక్యభాగములలో దేవదూతలు "దేవుని కుమారులు" అని పిలువబడ్డారు కాబట్టి ఈ అభిప్రాయమునకు కూడా కొంత విలువ ఉంది. మూడవ వ్యాఖ్య ప్రకారం దేవుని కుమారులు రాజులు లేక ధనికులు కావచ్చు మరియు వీరు సామాన్య



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

స్త్రీలను వివాహమాడియుండవచ్చు. ఈ అభిప్రాయమునకు కూడా కొంత విలువ ఉంది, ఎందుకంటే 2 సమూ. 7:14 మరియు కీర్తనలు 2:7లో దావీదు కుమారుడు దేవుని కుమారునిగా పిలువబడినట్లే పురాతన పశ్చిమ ఆసియాలో రాజులు దేవుని కుమారులని పిలువబడేవారు. నేను ఈ మూడవ అనువాదమునకు ఎక్కువ మొగ్గుచూపుతాను, కాని వీటిలో దేనిని కూడా మనము ఒక నిర్ణయాత్మక సిద్ధాంతముగా పరిగణించకూడదు. వీరు ఎవరో మనకు స్పష్టముగా తెలియకపోయినప్పటికీ, వీరు ఏమి చేశారో మనము స్పష్టముగా తెలిసుకొనవచ్చు. ఆదికాండము 6:2ను జ్ఞాపకము చేసుకోండి, అక్కడ ఇలా చదువుతాము:

> దేవుని కుమారులు... తమకు మనస్సుకువచ్చిన స్త్రీలను [నరుల కుమార్తెలను] వివాహము చేసికొనిరి (ఆది. 6:2).

పాత నిబంధనలో ఒక న్యాయపరమైన వివాహమును వర్ణించుటకు ఇది సాధారణమైన భాష కాదు, మరియు స్త్రీలుగాని వారి కుటుంబములుగాని ఈ వివాహములకు సమ్మతి తెలుపలేదు అని ఇది బలముగా సూచిస్తుంది. దీనికి భిన్నముగా, దేవుని కుమారులు, వీరు బలమైన ధనవంతులుకావచ్చు, వారి సమ్మతి లేకుండా స్త్రీలను బలవంతముగా అపహరించారు. అనగా దేవుని కుమారులు తమకు నచ్చిన విధముగా ఈ స్త్రీల మీద అత్యాచారం చేశారని ఈ భాష సూచిస్తుంది. ఏది ఏమైనా, ఇంతకు ముందు కయీను మరియు అతని వారసులు చేసిన క్రియలలో ప్రత్యక్షమైన హింస ఇక్కడ జీవితములోని మరొక కోణమును తాకింది — స్త్రీలను చెరుపుట.

దేవుని కుమారుల నుండి వచ్చిన అపాయమును గూర్చి మోషే వర్ణించిన తరువాత, అతడు తన ముఖ్య అంశమును తెలియపరచాడు — ఈ సన్నివేశములకు దేవుని యొక్క ప్రతిస్పందన. ఆది. 6:3లో మనము ఈ మాటలను చదువుతాము.

> నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు; వారు తమ అక్రమ విషయములో నరమాత్రులైయున్నారు; అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగుననెను (ఆది. 6:3).

పాపము మానవ జాతిలోనికి హింసను తెచ్చిన మార్గములను బట్టి దేవుడు అలసిపోయాడు, మరియు ఈ భ్రష్టత్వమును నిత్యము సహించబోను అని ప్రకటించాడు. అయినను, దేవుడు తన కృపలో తన తీర్పును ప్రకటించుటకు ముందు మరొక నూట ఇరువది సంవత్సరములు మానవాళికి అవకాశం ఇచ్చాడు.

భూమి మీద రెండవ గుంపులో కార్యములు మరియు దానికి దేవుని యొక్క ప్రతిస్పందన ఆదికాండము 6:4-7లో కనిపిస్తుంది,నెఫీలీయులను గూర్చిన కథనము.

## నెఫీలీయులు

ఇంతకు ముందు 4వ వచనములో, అభివృద్ధి చెందిన మరొక భయంకరమైన పరిస్థితిని మనము చూశాము:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆ దినములలో నెఫీలీయులను వారు భూమి మీదనుండిరి; తరువాతను ఉండిరి. దేవుని కుమారులు నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారికి పిల్లలను కనిరి. పూర్వకాలమందు పేరు పొందిన శూరులు వీరే (ఆది. 6:4).

ఇప్పుడు, కొన్ని పాత బైబిళ్ళు సెప్టుజెంట్ ను అనుసరించి "నెఫీలిమ్" అను హెబ్రీ పదమును "శూరులు" అని అనువదించాయి. కాని ఈ అనువాదము తగినది కాదు ఎందుకంటే ఇది పదము యొక్క లక్షణములను సరిగా తెలియజేయదు. ఈ పదము యొక్క అసలు అర్థమును గూర్చి పండితులు భిన్నాభిప్రాయములను కలిగియున్నారు, కాని ఇది బలమైన యుద్ధవీరులను లేక యుద్ధము చేయు స్వాములను సంబోధిస్తుంది.

ఈ వాక్యభాగములో, మోషే ఈ నెఫీలీయులను "పూర్వకాలమందు పేరు పొందిన శూరులు" అని ప్రత్యేకముగా వర్ణించాడు. "శూరులు" లేక హెబ్రీ భాషలో *హగిబ్బోరిమ్* (*הַגִּבֹּרִים*) అను పదము యుద్ధవీరులను లేక బలమైన సైనికులను సూచిస్తుంది. ఈ సందర్భములో, నెఫీలీయుల యొక్క సైనిక శూరత్వమును ప్రతికూలముగా పరిగణించాలి. ఈ పురుషులు తమ దాడి చేయు యుద్ధవైఖరికి మరియు హింసకు సుప్రసిద్ధులు మరియు తమ చుట్టూ ఉన్నవారిని ఘోరముగా హింసించేవారు. కయీను తన సోదరుడైన హేబెలును హతమార్చినప్పుడు జరిగిన హింస, కయీను వారసుడైన లెమెకులో కొనసాగిన హింస, నెఫీలీయుల సైనికులు ప్రతి మలుపులో హింసను జరిగించుచుండగా తారా స్థాయికి ఎదిగింది. 5వ వచనములో మనము చదువునట్లు:

నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచెను (ఆది. 6:5).

నెఫీలీయుల యొక్క ప్రవేశం ద్వారా, మానవ జాతి యొక్క భ్రష్టత్వము ఎంతగా ఎదిగింది అంటే మానవాళిని పాపము సంపూర్ణంగా ఏలుబడి చేసింది. ఫలితంగా, 6-7 వచనాలలో మనము ఈ విధంగా చదువుతాము:

తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను. అప్పుడు యెహోవా నేను సృజించిన నరులను నరులతోకూడ జంతువులును పురుగులును ఆకాశ పక్ష్యాదులును భూమిమీద నుండకుండ తుడిచివేయుదును; ఏలయనగా నేను వారిని సృష్టించినందుకు సంతాపము నొందియున్నాననెను (ఆది. 6:6-7).

నెఫీలీయులు తన లోకమును ఏ విధంగా భయభ్రాంతులను చేసారో దేవుడు చూశాడు, మరియు లోకమంతటిని నాశనము చేయు విధముగా జోక్యము చేసుకొనుటకు సమయము ఆసన్నమైనదని నిర్ధారించుకున్నాడు.

### తరువాత

సంతోషకరముగా, ఆది. 6:1-8 తీర్పు మాటలతో ముగియదు. బదులుగా, తాను వ్రాసిన ప్రాచీన చరిత్రలోని ఈ భాగములో కనిపించు పద్ధతులను అనుసరించి, 8వ వచనములో మోషే ఒక నిరీక్షణా పదమును జోడించాడు. పాపము యొక్క భ్రష్టత్వము వలన దేవుడు మానవాళిని నాశనం చేయుటకు నిర్ణయించుకున్నా గాని, ఒక వ్యక్తి నిరీక్షణను కలిగించాడు అని అక్కడ మనము చదువుతాము:

అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను (ఆది. 6:8).

ఈ కొన్ని మాటలలో, మోషే భయము మరియు విమోచనను గూర్చిన నిరీక్షణ వరుసను ముగించాడు. జలప్రళయము కారణంగా హింసాత్మకమైన, పాపముతో నిండిన మానవాళి యొక్క నాశనము ద్వారా భవిష్యత్ తరముల వారికి విమోచన కలుగుతుంది.

ఆదికాండము 4:1-6:8 యొక్క సాహిత్య నిర్మాణములను అన్వేషించుటకు, ఆదికాండములోని ఈ అధ్యాయములు రెండు ముఖ్యమైన విషయముల మీద దృష్టిపెడతాయని మనము చూస్తాము: మొదటిగా, కయీను మరియు అతని వారసుల దినములలో దేవునికి విరోధముగా తిరుగుబాటు చేసినవారి ద్వారా కలిగిన హింసను గూర్చిన భయము మీద అవి దృష్టిపెడతాయి; రెండవదిగా, దేవుని కుమారులు మరియు నెఫీలీయుల దినములలో పాపాత్మకమైన ప్రజల ద్వారా కలిగిన భయము మీద అవి దృష్టిపెడతాయి. అయితే, ఈ రెండు సందర్భాలలో, షేతు యొక్క ఒక ప్రత్యేకమైన కుమారుడైన నోవహు అను పేరుగల వాని ద్వారా దేవుడు విమోచనను కలిగిస్తాడని మోషే సూచించాడు.

ఆదికాండములోని ఈ భాగము యొక్క సామన్య నిర్మాణము మరియు ముఖ్య అంశాలను ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, రెండవ ప్రశ్నను అడుగుటకు మనము సిద్ధముగా ఉన్నాము. ఈ అధ్యాయముల యొక్క వాస్తవిక అర్థము ఏమిటి? మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి వాగ్దాన దేశమునకు నడిపించుచుండగా మోషే వారికి ఏమి తెలియపరచగోరాడు?

## వాస్తవిక అర్థము

ప్రాచీన చరిత్రలోని ఈ భాగము యొక్క వాస్తవిక అర్థమును గ్రహించుటకు, రెండు విషయములను పరిగణించుట ఉపయోగకరముగా ఉంటుంది: మొదటిగా, ప్రాచీన చరిత్రలోని ఈ భాగమును మోషే ఇశ్రాయేలు యొక్క అనుభవముతో ఎలా అనుబంధపరచాడో చూద్దాము; రెండవదిగా, మోషే యొక్క వాస్తవిక పాఠకుల మీద ఈ అనుబంధముల యొక్క అంతర్భావములను చూద్దాము. మొదటిగా ఈ అధ్యాయములను తాను నాయకత్వము వహించుచున్న ఇశ్రాయేలీయుల అనుభవములతో మోషే ఎలా అనుబంధపరచాడో చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## సంబంధములు

ఆదిమ మానవ చరిత్రలో జరిగిన హింసను ఇశ్రాయేలు అనుభవించిన హింసాత్మకమైన అనుభవాలను పోలిన విధముగా వర్ణించుట ద్వారా తాను వ్రాసిన ప్రాచీన చరిత్రలోని ఈ అధ్యాయములను మోషే సమకాలీన లోకముతో అనుబంధపరచాడు. ఈ విధంగా చేయుట ద్వారా, ఇశ్రాయేలు ఎదుర్కొనుచున్న సమస్యలు ప్రాచీన లోకములోని సమస్యలను పోలియున్నవని అతడు ఎత్తి చూపాడు.

ఇప్పుడు, ఈ సారుప్యతలను మోషే ఏ విధంగా స్థాపించాడో విశ్లేషించుటకు, మరొకసారి ఆది. 4:1-6:8లోని రెండు ప్రధానమైన భాగములను మరొకసారి చూద్దాము: 4-5 అధ్యాయములలో ఉన్న ముందరి హింస మరియు విమోచన నిరీక్షణ అను మొదటి సందర్భము, మరియు 6:1-8లో తరువాతి హింస మరియు విమోచన నిరీక్షణ అను రెండవ సందర్భము. మొదటిగా ఆదికాండము 4-5 అధ్యాయములు ఇశ్రాయేలు యొక్క అనుభవముతో ఎలా అనుబంధపరచబడ్డాయో చూద్దాము.

### ముందరి హింస మరియు నిరీక్షణ

ఆదికాండము 4-5లో దుష్టుల మరియు నీతిమంతుల యొక్క గుణములను మనము చూచుచుండగా, తన పాఠకులు కయీనును మరియు అతని కుటుంబమును ఐగుప్తీయులతో పోల్చుకొనునట్లు, అదే విధముగా హేబెలు, షేతు, మరియు షేతు వంశములోని ఇతరులను దేవుని ప్రజలైన తమతోను పోల్చుకొనునట్లు మోషే తన రచనను రూపొందించాడని స్పష్టమవుతుంది. ఇప్పుడు, మోషే ఈ సంబంధమును ఎలా నిర్మించాడు?

కథనములు. ఆది. 4:1-16లోని పాపియైన కయీను యొక్క వృత్తాంతమును పరీక్షిస్తూ మనము ఆరంభించాలి. ఈ వృత్తాంతములో, ఇశ్రాయేలీయులు ఈ వాక్యభాగమును తమ జీవితములకు అనువర్తించుకొను విధముగా మోషే కనీసం ఐదు విషయముల మీద దృష్టిపెట్టాడు. మొదటిగా, ఈ అనువర్తనలను చేయుటకు కయీను హేబెలుల యొక్క వృత్తులను మోషే ప్రస్తావించాడు.

ఆది. 4:2లో కయీను హేబెలుల మధ్య చూపిన మొదటి వ్యత్యాసమును గూర్చి వినండి:

> హేబెలు గొఱ్ఱల కాపరి; కయీను భూమిని సేద్యపరచువాడు (ఆది. 4:2)

ఈ వాక్యభాగము సూచించుచునట్లు, కయీను ఒక స్థిరమైన వ్యవసాయకుడు, అనగా ఒక రైతు, మరియు హేబెలు ఒక గొర్రెలకాపరి. పురాతన కాలములలో మరియు ఆధునిక కాలములలో కూడా, స్థిరమైన, వ్యవసాయము చేయు సమాజములు మరియు సంచారజాతులైన గొర్రెలకాపరుల మధ్య సంఘర్షణలు చాలా సహజముగా జరుగుతుంటాయి. మరియు ఆదికాండము గ్రంథము స్వయంగా సూచించుచునట్లు, ఇట్టి సంఘర్షణను గూర్చి మరియు వారు ఐగుప్తులో ఉన్నప్పుడు వారు ఎదుర్కొన్న గంభీరమైన సమస్యలను గూర్చి మోషేకు మరియు ఇశ్రాయేలీయులకు బాగుగా తెలుసు. ఆది. 46:33-34లో, ఐగుప్తుకు వచ్చిన తన సహోదరులకు యోసేపు ఈ సూచననిచ్చాడు:

> గొఱ్ఱల కాపరియైన ప్రతివాడు ఐగుప్తీయులకు హేయుడు గనుక ఫరో మిమ్మును
> పిలిపించి మీ వృత్తి యేమిటని అడిగినయెడల మీరు గోషెను దేశమందు
> కాపురముండునట్లు మా చిన్నతనమునుండి ఇదివరకు నీ దాసులమైన మేమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మా పూర్వీకులును పశువులు గలవారమై యున్నామని ఉత్తరమియ్యుడని చెప్పెను (ఆది. 46:33-34).

కయీను రైతు అని హేబెలు గొర్రెలకాపరి అని మోషే ఎందుకు ప్రస్తావించాడో యోసేపు ఇక్కడ ఇచ్చిన సూచనలు మనకు ఒక మెళకువను అందిస్తాయి. తన ఇశ్రాయేలీయ పాఠకులు వ్యవసాయకుడైన కయీనును ఐగుప్తీయులతో అనువర్తించుకోవాలని అతడు కోరాడు, మరియు ఇశ్రాయేలీయులు తమను హింసించబడిన గొర్రెలకాపరియైన హేబెలుతో అనువర్తించుకోవాలని అతడు కోరాడు.

ఈ వృత్తాంతమునకు మరియు మోషే యొక్క వాస్తవిక పాఠకులకు మధ్య ఉన్న రెండవ అనుబంధము కయీను హేబెలులు బలులను అర్పించినప్పుడు కలిగియుండిన ఉద్దేశములలో కనిపిస్తుంది. ఆదికాండము 4 చెబుతున్నట్లు, దేవుడు కయీను అర్పణను తిరస్కరించాడు మరియు హేబెలు అర్పణను అంగీకరించాడు. దేవుడు ఈ అర్పణల మధ్య బేధము చూపుటకు కారణము ఆది. 4:3-4లో స్పష్టము చేయబడింది, అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> కయీను పొలముపంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను. హేబెలు కూడ తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను (ఆది. 4:3-4).

మోషే ఈ అర్పణలను వర్ణించిన విధానమును గమనించండి. 3వ వచనములో కయీను “పొలముపంటలో కొంత” అర్పించాడని అతడు చెప్పాడు, కాని హేబెలు “తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని” అర్పించాడని అతడు వ్రాశాడు. ఈ వ్యత్యాసము చాలా ప్రాముఖ్యమైనది. కయీను తన పొలములో చేతికి దొరికిన ఫలములను తెచ్చాడు. అతని ఆరాధన నామమాత్రమైనది ఎందుకంటే అతడు తన పంటలోని ఉత్తమమైన భాగమును దేవుని కొరకు తీయలేదు. అయితే హేబెలు తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో (మోషే ధర్మశాస్త్రము ప్రకారం అత్యంత ఉత్తమమైన పశువులు) క్రొవ్విన వాటిని (పాత నిబంధన బలుల నిమిత్తము ఉత్తమమైనవిగా ఎంచబడినవి) తెచ్చుట ద్వారా యథార్థ హృదయముతో దేవుని ధర్మశాస్త్రమును నెరవేర్చాడు. కయీను ఇచ్చిన అర్పణ ఒక కపటముగల ఆచారముగా మాత్రమే ఉన్నది. కాని దీనికి భిన్నముగా, హేబెలు దేవునికి యథార్థమైన భక్తిని కనుపరచాడు.

ఐగుప్తీయులు మరియు ఇశ్రాయేలు మధ్య మరికొన్ని అనుబంధములను వెలికితీయుటకు మోషే కయీను హేబెలులు అర్పించిన అర్పణల మధ్య ఉన్న వ్యత్యాసమును ఉపయోగించాడు. ఈ నేపథ్యము చాలా ప్రాముఖ్యమైనది ఎందుకంటే యెహోవాకు బలులను అర్పించాలి కాబట్టి ఇశ్రాయేలును విడిచిపెట్టమని అడుగుటకు ఫరో యొద్దకు మోషే మొదటిసారి వెళ్లాడు. నిర్గమ. 5:3లో మనము చదువునట్లు, మోషే అహరోనులు ఫరోతో ఈ మాటలను చెప్పారు:

> హెబ్రీయుల దేవుడు మమ్మును ఎదుర్కొనెను, సెలవైన యెడల మేము అరణ్యములోనికి మూడు దినముల ప్రయాణమంత దూరముపోయి మా దేవుడైన యెహోవాకు బలి అర్పించుదుము (నిర్గమ. 5:3).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కాని ఫరో వారి విన్నపమును తిరస్కరించాడు. మోషే 4వ వచనములో నివేదించినట్లు, ఫరో వారితో ఇలా అన్నాడు:

> అందుకు ఐగుప్తు రాజు మోషే అహరోనూ, ఈ జనులు తమ పనులను చేయకుండ మీరేల ఆపుచున్నారు? మీ బరువులు మోయుటకు పొండనెను (నిర్గమ. 5:4).

కాబట్టి నామమాత్ర అర్పణలతో కయీను దేవుని అగౌరవపరచిన విధముగానే, ఐగుప్తీయులు ఇశ్రాయేలీయుల దేవునికి నిజమైన ఆరాధనను చేయలేదు. అయినను, హేబెలు యథార్థమైన మరియు అంగీకారయోగ్యమైన అర్పణలను అందించిన విధముగానే, ఇశ్రాయేలీయులు యెహోవాను నిజముగా ఆరాధించుట కొరకు అన్వేషించారు. ఈ విధంగా, మోషే కయీనును ఐగుప్తుతో, హేబెలును ఇశ్రాయేలుతో మరొకసారి పోల్చాడు. హత్యా ఉద్దేశము ద్వారా మోషే మూడవ విధముగా ఇశ్రాయేలు అనుభవముతో అనుబంధములను సృష్టించాడు. కయీను తన సోదరుడైన హేబెలును హతమార్చాడు, మరియు ఐగుప్తులో జరిగిన ఇశ్రాయేలీయుల యొక్క హత్యలను జ్ఞాపకము చేసుకున్నప్పుడు ఈ సన్నివేశము యొక్క ప్రాముఖ్యత మనకు స్పష్టమవుతుంది. ఐగుప్తీయులు ఇశ్రాయేలీయులతో వెట్టి చాకిరి చేయించుట మాత్రమేగాక, వారి శిశువులతో సహా అనేకమందిని హతమార్చారని నిర్గమ 1-2లో మనము చదువుతాము. ఈ విధంగా మోషే కయీను మరియు ఐగుప్తీయుల మధ్య, హేబెలు మరియు ఇశ్రాయేలీయుల మధ్య మరికొన్ని అనుబంధములను రూపొందించాడు.

భూమి మీద కయీను ఉన్న స్థలమును వర్ణించుట ద్వారా నాల్గవ విధముగా మోషే ఈ అనుబంధములను సృష్టించాడు. హేబెలును హతమార్చినందుకు దేవుడు కయీనును శపించినప్పుడు, అతనిని ఆయన సారవంతమైన భూమి మీద నుండి బయటకు తోలివేశాడు. ఆది. 4:11-12లో ఇలా వ్రాయబడియున్నది:

> యీ నేలమీద ఉండకుండ, నీవు శపింపబడినవాడవు; నీవు నేలను సేద్యపరుచునప్పుడు అది తన సారమును ఇక మీదట నీకియ్యదు (ఆది. 4:11-12).

తన వ్యవసాయము చాలా తక్కువ ఫలమును ఇచ్చు స్థలములలో నివసించునట్లు కయీను శపించబడ్డాడు. కయీను ఉన్న స్థలమును గూర్చి ఇవ్వబడిన ఈ వివరణ ఐగుప్తు దేశము మరియు తాను ఇశ్రాయేలును తీసుకొని వెళ్ళబోవుచున్న దేశములను గూర్చి మోషే చేసిన విశ్లేషణలో చక్కగా అమర్చబడుతుంది. ద్వితీ. 11:10-12లో మోషే కనాను మరియు ఐగుప్తుల మధ్య వ్యత్యాసమును చూపిన విధానమును వినండి:

> మీరు స్వాధీనపరచుకొనబోవు దేశము మీరు బయలుదేరి వచ్చిన ఐగుప్తుదేశము వంటిది కాదు. అక్కడ నీవు విత్తనములు విత్తి కూరతోటకు నీరు కట్టినట్లు నీ కాళ్లతో నీ చేలకు నీరు కట్టితివి. మీరు నది దాటి స్వాధీనపరచుకొనుటకు వెళ్లుచున్న దేశము కొండలు లోయలు గల దేశము. అది ఆకాశ వర్షజలము త్రాగును. అది నీ దేవుడైన యెహోవా లక్ష్యపెట్టు దేశము (ద్వితీ. 11:10-12).

దేవుడు కయీనును ఏదెను నుండి దూరముగా ఉన్న ప్రాంతమునకు, అనగా సేద్యపరచుట కష్టముగా ఉండు ఐగుప్తు వంటి స్థలమునకు పంపాడు. మోషే యొక్క ఇశ్రాయేలు పాఠకులు కయీనును ఐగుప్తీయులతో పోల్చుకొనుటకు ఈ సత్యము మరొక మార్గమైయున్నది.

ఆదికాండము 4-5 కయీనును ఐగుప్తుతో మరియు హేబెలును ఇశ్రాయేలుతో పోల్చిన ఐదవ విధానము కయీను యొక్క భద్రతను గూర్చిన అంశములో ఉన్నది. కయీను తన సహోదరుని హతమార్చినప్పటికీ, దేవుడు అతనిని అపాయము నుండి భద్రపరచాడు. ఆది. 4:15లో ఈ మాటలను మనము చదువుతాము:

> **యెవడైనను కయీనును చంపినయెడల వానికి ప్రతిదండన యేడంతలు కలుగుననెను (ఆది. 4:15).**

కయీను హంతకుడైనప్పటికీ దేవుడు అతనిని అపాయము నుండి కాపాడాడు. మరొకసారి, ఇశ్రాయేలు ఈ సన్నివేశములను ఐగుప్తులో తమ అనుభవముతో పోల్చుకొనుటకు మోషే వీటిని గూర్చి ప్రస్తావించినట్లు మనము చూస్తాము. దేవుడు ఐగుప్తుకు గొప్ప భద్రతను కలిగించాడు. వారు హంతకులైయుండి దేవుని ఉగ్రతకు పాత్రులైయున్నప్పటికీ, చాలా కాలము వరకు దేవుడు ఐగుప్తుకు విశేషమైన భద్రతను అందించాడు.

కాబట్టి, కనీసం ఐదు విధాలుగా మోషే ఈ ప్రాచీన కాలము మరియు ఇశ్రాయేలు యొక్క నిర్గమన కాలము మధ్య అర్థవంతమైన సారూప్యతలను స్థాపించాడు. కయీనును ఐగుప్తీయులతో పోల్చుతూ, హేబెలును దేవుని ప్రజలైన తమతో పోల్చుకుంటూ తన ఇశ్రాయేలీయ పాఠకులు ఈ వృత్తాంతమును తమ జీవితములకు అనువర్తించుకోవాలని మోషే కోరినట్లు వృత్తులు, ఆరాధన, హత్య, స్థలము మరియు భద్రత అను అంశములన్ని కూడా సూచిస్తాయి.

పాపియైన కయీనును గూర్చిన వృత్తాంతములో స్థాపించబడిన అనుబంధములను ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఆది. 4:25-26లో సమాంతరముగా ఉన్న నీతిగల షేతును గూర్చిన కథనము వైపుకు ఇప్పుడు దృష్టిని మళ్ళించాలి.

ఇంతకు ముందు మనము చూసినట్లు, మోషే షేతును గూర్చి మరియు అతని కుమారుడైన ఎనోషును గూర్చి ఒక ముఖ్యమైన వ్యాఖ్యను చేశాడు. ఆది. 4:26లో మనము ఈ మాటలను చదువుతాము:

> **అప్పుడు యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది (ఆది. 4:26).**

తన పాఠకులు హేబెలుతో మాత్రమేగాక, హేబెలును భర్తీ చేసిన ఆదాము కుమారుడైన షేతుతో కూడా తమను తాము గుర్తించుకోవాలని మోషే షేతు మరియు అతని కుమారుని గూర్చిన ఈ సత్యమును ప్రస్తావించాడు.

మొదటిగా, షేతు దైవికమైన యెహోవా నామమును ఉపయోగించాడు, మరియు ఇది అతనిని ఇశ్రాయేలుతో అనుబంధపరచింది. ఆసక్తికరముగా, యెహోవా అను నామము మోషే దినములలో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వెలుగులోనికి వచ్చింది అని నిర్గమకాండము స్పష్టము చేస్తుంది. ఉదాహరణకు, నిర్గమ. 3:15లో దేవుడు మోషేతో ఈ విధంగా మాట్లాడాడు.

> మరియు దేవుడు మోషేతో నిట్లనెను మీ పితరుల దేవుడైన యెహోవా, అనగా అబ్రాహాము దేవుడు ఇస్సాకు దేవుడు యాకోబు దేవుడునైన యెహోవా మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెను. నిరంతరము నా నామము ఇదే, తరతరములకు ఇది నా జ్ఞాపకార్థక నామము (నిర్గమ. 3:15).

యెహోవా అను నామము షేతు దినముల నుండి ఉపయోగములో ఉన్నదని బైబిలు నివేదికలు సూచించుచున్నప్పటికీ, మోషే కాలములో, ఈ నామము దేవుని కొరకు ఉపయోగించబడిన ప్రధానమైన నామమైనది. ఈ కారణము చేత, మోషే నాయకత్వములోని నమ్మకమైన ఇశ్రాయేలీయులు తమను తాము నీతిమంతుడైన షేతుతో గుర్తించుకొనియుండవచ్చు. అతని వలె, వారు కూడా యెహోవా నామమును ఇష్టపడ్డారు. రెండవదిగా, ప్రార్థన అను అంశము ద్వారా ఇశ్రాయేలీయులు తమను తాము షేతుతో గుర్తించుకొనియుండవచ్చు. ఈ ఉద్దేశము ఆది. 4:26లో కూడా కనిపిస్తుంది, అక్కడ షేతు కుటుంబము "యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభించెను" అని మోషే వ్రాస్తున్నాడు. పాత నిబంధనలో "యెహోవా నామమున ప్రార్థించుట" అను మాట చాలాసార్లు సమస్యలో లేక అవసరతలో దేవుని సహాయము కొరకు వేడుకొనుట అను అర్థమునిచ్చేది. దీని వెలుగులో మోషే తన కాలములోనే ఇశ్రాయేలుతో రెండవ అనుబంధమును కూడా వెదికాడు అని మనము చూడవచ్చు. షేతు మరియు ఎనోషు ఆయనకు ప్రార్థించినట్లే ఐగుప్తు నుండి నిర్గమనలో అనేక విపత్తుల మధ్య ఇశ్రాయేలు సహాయము కొరకు యెహోవాను వేడుకొనినట్లు పంచకాండములలోని ఇతర చోట్ల మనము చూస్తాము. తన సమకాలీన లోకముతో సమాంతరతలను నిర్మించుటకు మోషే పాపియైన కయీను మరియు నీతిమంతుడైన షేతును గూర్చిన కథనములను రూపొందించాడని మనము చూస్తాము. ఐగుప్తీయులు కయీనును పోలియున్నట్లు తన పాఠకులు గమనించాలని అతడు కోరాడు. అలాగే వారు స్వయంగా హేబెలు మరియు షేతును పోలియున్నట్లు తమ పాఠకులు గమనించాలని అతడు కోరాడు.

ఈ సామాన్య అనుబంధములను మనస్సులో ఉంచుకొని, కయీను మరియు షేతు యొక్క వంశావళులను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

వంశావళులు. మనము చూడబోవుచున్నట్లు, ఇశ్రాయేలీయులు ఐగుప్తీయులను దుష్టులతోను తమనుతాము నీతిమంతులతోను గుర్తించుకొనుట కొనసాగించు విధముగా మోషే ఈ వంశావళులను రూపొందించాడు. తన ముఖ్య ఉద్దేశ్యమును బలపరచుటకు, ఆది. 4:17-24 కయీను యొక్క వంశమును ఐగుప్తుతో నిస్సందేహమైన అనుబంధములు కలిగినదిగా చూపునట్లు రూపొందించబడినది. ఈ అనుబంధములు కనీసం ఆరు విధములలో ప్రత్యక్షమవుతాయి. మొదటిగా, మోషే పట్టణమును కట్టువానిగా కయీను మీద దృష్టిపెడతాడు. ఆది. 4:17లో అతడు వ్రాసినట్లు:

> అప్పుడు [కయీను] ఒక ఊరు కట్టిం[చెను] (ఆది. 4:17).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఐగుప్తీయులు గొప్ప పట్టణములను కట్టువారని ఇశ్రాయేలీయులకు బాగుగా తెలుసు అని చెప్పవలసిన అవసరం లేదు — ఇశ్రాయేలీయులు ఐగుప్తులో బానిసలుగా ఉన్నప్పుడు ఐగుప్తీయుల కొరకు పట్టణములను కట్టుట వారు చేసిన వెట్టి చాకిరిలో ఒక భాగమైయున్నది. ఇందు మూలముగా, కయీనును గూర్చిన ఈ మాటలు అతనిని ఐగుప్తీయులతో గుర్తించుటకు బలమైన కారణములను ఇచ్చియుండవచ్చు.

రెండవదిగా, కయీను కట్టిన పట్టణము యొక్క పేరును కూడా మనము పరిగణలోనికి తీసుకోవాలి. ఆది. 4:17లో మనము ఈ మాటలను చదువుతాము:

> [కయీను] ఒక ఊరు కట్టించి ఆ ఊరికి తన కుమారుని పేరునుబట్టి హనోకను పేరు పెట్టెను (ఆది. 4:17).

మోషే దినములలోని ఇశ్రాయేలీయులకు, ఈ సత్యము ఆ నాటి ఐగుప్తీయుల ఆచారమును జ్ఞాపకము చేసింది. నిర్గమ. 1:11లో మోషే నివేదించినట్లు:

> కాబట్టి [ఐగుప్తీయులు] వారిమీద పెట్టిన భారములలో [ఇశ్రాయేలీయులను] శ్రమపెట్టుటకు వెట్టి పనులు చేయించు అధికారులను వారిమీద నియమింపగా వారు ఫరో కొరకు ధాన్యాదులను నిలువచేయు పీతోము రామెసేసను పట్టణములను కట్టిరి (నిర్గమ. 1:11)

రామెసేసు అను పేరుగల ఫరోకు జ్ఞాపికగా రామెసేసు పట్టణము కట్టబడింది. కయీను వలెనె, తమ సొంత మహిమ మరియు ఘనత కొరకు ఐగుప్తీయులు కూడా పట్టణములకు తమ పేర్లను పెట్టుకున్నారు. ఈ విధంగా, కయీను యొక్క వంశావళి కయీను మరియు ఐగుప్తీయుల మధ్య మరొక అనుబంధమును స్థాపించింది.

కయీను వంశము మరియు ఐగుప్తు మధ్య ఉన్న మూడవ అనుబంధము హత్య చేయుటను బట్టి కయీను వంశపువాడైన లెమెకు చూపిన అతిశయములో కనిపిస్తుంది. 4:23లో లెమెకు తన భార్యల ఎదుట తనను తాను స్తుతించుకొను విధముగా పాటను పాడినట్లు చూస్తాము:

> ఓ ఆదా ఓ సిల్లా, నా పలుకు వినుడి.
> లెమెకు భార్యలారా, నా మాట ఆలకించుడి.
> నన్ను గాయపరచినందుకై ఒక మనుష్యుని చంపితిని (ఆది. 4:23).

తాను చేసిన హింసాత్మక కార్యములను బట్టి లెమెకు చూపిన అతిశయము పురాతన ఇశ్రాయేలీయులు అతనిని ఐగుప్తీయులతో గుర్తించునట్లు చేసియుంటుంది. అనేక పురాతన ఐగుప్తు శిలాఫలకాలు ఫరోలు మరియు వారి సైన్యములు చేసిన హింసాత్మకమైన దాడులను ఘనపరచేవని ఇశ్రాయేలీయులకు అప్పటికి తెలిసే ఉంటుంది.

పిల్లల మరణము మీద మోషే పెట్టిన దృష్టిలో నాల్గవ అనుబంధము కనిపిస్తుంది. లెమెకు పలికిన మాటలను మరొకసారి వినండి. 4:23లో మనము ఇలా చదువుతాము:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నన్ను గాయపరచినందుకై ఒక మనుష్యుని చంపితిని
> నన్ను దెబ్బ కొట్టినందుకై ఒక పడుచువాని చంపితిని (ఆది. 4:23).

ఇక్కడ "పడుచువాడు" అని అనువదించబడిన హెబ్రీ పదము ఎలేద్ (יֶלֶד), మరియు ఇది చాలా సార్లు కేవలం "బాలుడు" అని అనువదించబడుతుంది. లెమెకు హతమార్చినవారిలో ఒకరు బాలుడు కావచ్చు. నిర్గమకాండము మొదటి అధ్యాయములో, ఇశ్రాయేలీయుల బాలురనందరిని హతము చేయమని ఫరో ఆజ్ఞాపించిన విషయము మనందరికీ తెలుసు. కయీను వంశపువాడైన లెమెకు వలెనె, ఐగుప్తీయులు కూడా నిరాయుధులైన ఇశ్రాయేలును, వారి యొక్క మగ శిశువులను హతము చేశారు.

కయీను కుటుంబము మరియు ఐగుప్తీయుల మధ్య కనిపించు ఐదవ అనుబంధము లెమెకు ఎక్కువ భద్రత కోరుటలో కనిపిస్తుంది. ఆది. 4:24లో, లెమెకు కయీను కంటే ఎక్కువ భద్రతను కలిగియున్నట్లు దావా చేశాడు:

> ఏడంతలు ప్రతి దండన కయీను కోసము వచ్చిన యెడల
> లెమెకు కోసము డెబ్బది యేడంతలు వచ్చుననెను (ఆది. 4:24).

దేవుడు తనను భద్రపరచాడని లెమెకు నమ్మినట్లే, ఐగుప్తులోని ఫరోలు కూడా తమ దేవతలు వారిని రక్షిస్తారు అనే నిశ్చయత కలిగియుండేవారు. వాస్తవమేమిటంటే, ఐగుప్తీయులు అనేక సంవత్సరముల పాటు అపాయము నుండి భద్రతను అనుభవించారన్నట్లు అనిపిస్తుంది.

ఆరవ స్థానములో, కయీను వంశము వారి యొక్క సాంస్కృతిక సంక్లిష్టతను కూడా మనము గమనించాలి. ఆది. 4:20-22లో కయీను వంశపు సోదరులైన యాబాలు, యూబాలు మరియు తూబల్కయీను అను వారు వర్ణించబడిన విధానమును వినండి;

> యాబాలు... పశువులు గలవాడై గుడారములలో నివసించువారికి
> మూలపురుషుడు... యూబాలు... సితారాను సానికను వాడుక
> చేయువారికందరికిని మూలపురుషుడు... తూబల్కయీను... పదునుగల రాగి
> పనిముట్లన్నిటిని ఇనుప పనిముట్లన్నిటిని చేయువాడు (ఆది. 4:20-22).

ఈ మాటలతో, మోషే కయీను కుటుంబము చాలా సంక్లిష్టమైనది అని తెలియపరచాడు. యాబాలు ఇక గొర్రెల కాపరిగా లేడు; అతడు పశుపాలన ఆరంభించాడు. యూబాలు సంగీతమును కనుగొన్నాడు, మరియు తూబల్కయీను సంక్లిష్టమైన లోహశాస్త్రమును కనుగొన్నాడు. మోషే దినములలోని ఇశ్రాయేలీయులు ఈ సంబంధమును తప్పిపోవుట చాలా కష్టమయ్యేది. ఇశ్రాయేలు పితరుల యొక్క సులువైన, సంచార జీవితమునకు భిన్నముగా, ఐగుప్తు సంస్కృతి చాలా సంక్లిష్టమైనదిగా ఉండేది. కయీను వంశము మరియు ఐగుప్తీయుల మధ్య తన పాఠకులు ఒక అనుబంధమును కనుగొనాలని కోరుతూ మోషే పాపాత్మకమైన కయీను వంశావళిని ఈ విధంగా వర్ణించాడు.

కాబట్టి, కనీసం ఆరు విధాలుగా మోషే కయీను వంశావళి మరియు ఐగుప్తీయుల మధ్య అనుబంధములను వెలికితీశాడని మనము చూస్తాము. కయీను కుటుంబము యొక్క పట్టణములను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కట్టుట, పట్టణములకు పేర్లు పెట్టుట, చేసిన హత్యను బట్టి అతిశయించుట, పిల్లలను హింసించుట, దైవిక భద్రత, మరియు సాంస్కృతిక సంక్లిష్టత వంటి వివరణలు ఈ అనుబంధములను స్థాపించుటకు రూపొందించబడినవి.

ఇప్పుడు మనము ఆది. 5:1-32లో ఉన్న షేతు యొక్క వంశావళిని చూడవలసియున్నది. మనము ఊహించు విధముగానే, తన ఇశ్రాయేలీయ పాఠకులు తమను తాము షేతు యొక్క వంశముతో గుర్తించుకొనుటకు మోషే షేతు యొక్క వంశావళిని నిర్మించాడు. ఈ అనుబంధము కనీసం నాలుగు విషయముల మీద నిర్మించబడింది. మొదటిగా, భౌతిక స్థాయిలో, ఇశ్రాయేలు దేశము షేతు వంశములో నుండి వెలువడింది. ఆది. 5:32లో నోవహు యొక్క ముగ్గురు కుమారులను గూర్చి మనము చదువుతాము:

> **నోవహు ఐదువందల యేండ్లు గలవాడై షేమును హామును యాపెతును కనెను (ఆది. 5:32).**

షేము అను పేరు మోషేకు విశేషముగా ప్రాముఖ్యమైనది, ఎందుకంటే షేము ఇశ్రాయేలునకు పితరుడైయున్నాడు. ఆధునిక భాషలలో "సెమిటిక్" లేక "సెమైట్" అను పదములు షేము అను పేరు నుండి వెలువడినవి. షేము వంశములో నుండి ఇతర దేశములు కూడా వెలువడినప్పటికీ, ఇశ్రాయేలీయులు దేవుని ద్వారా యేర్పరచబడిన ప్రత్యేకమైన జనాంగము, మరియు వారు షేము వంశమునకు చెందినవారు. కాబట్టి, ఈ సులువైన భౌతిక భావనలో, మోషే తన ఇశ్రాయేలీయ పాఠకులను షేతు వంశావళితో కలిపాడు. షేతు వారసుల యొక్క నీతి మీద మరలా మరలా దృష్టిపెట్టుటలో షేతు క్రమమునకు ఇశ్రాయేలుకు మధ్య ఉన్న రెండవ అనుబంధము కనిపిస్తుంది. షేతు క్రమము నమ్మకమైనదిగాను నీతిగలదిగాను పరిగణించబడింది. ఉదాహరణకు, ఆది. 5:24 ప్రకారం:

> **హనోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక అతడు లేకపోయెను (ఆది. 5:24).**

హెబ్రీ బైబిలులో, "దేవునితో నడిచెను" అను వ్యక్తీకరణ హనోకు మరియు నోవహును సంబోధిస్తూ మాత్రమే ఉపయోగించబడింది. అయినను, మరలా మరలా, ముఖ్యముగా ద్వితీయోపదేశకాండములో, యెహోవా మార్గములలో నడచుట ద్వారా వారు హనోకు వలె ఉండాలని మోషే ఇశ్రాయేలుకు తెలియజేశాడు. ఈ విధంగా, మోషేను అనుసరించిన నమ్మకమైన ఇశ్రాయేలీయులు షేతు క్రమములో మరొక గుర్తింపు బిందువును పొందుకున్నారు. హనోకు వలె ఉండుట వారి లక్ష్యమైయుండెను. షేతు వంశావళి మరియు ఇశ్రాయేలు అనుభవమునకు మధ్య నాల్గవ అనుబంధము షేతు వంశమువారి మీద మోషే ఉంచిన ఉద్ఘాటనలో కనిపిస్తుంది. షేతు వంశావళిలో, తన వారసులు లెక్కకు మించిన వారైయ్యారు అని మనము నేర్చుకుంటాము. షేతు వంశము వారికి "ఇతర కుమారులు కుమార్తెలు" పుట్టారు అని చెప్పుట ద్వారా మోషే షేతు వంశము యొక్క సంఖ్యా ఎదుగుదలను తెలియజేశాడు. వాస్తవానికి అతడు ఈ వ్యాఖ్యను ఆదికాండము 5లో తొమ్మిదిసార్లు వ్రాశాడు. షేతు క్రమములోని ప్రజల సంఖ్య మీద ఉంచిన ఉద్ఘాటన మోషే యొక్క ఇశ్రాయేలీయ పాఠకులకు ప్రాముఖ్యమైనది ఎందుకంటే, ఐగుప్తులో మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నిర్గమము కాలములో దేవుడు వారిని సంఖ్యాపరముగా బహుగా దీవించాడు అని వారికి తెలుసు. నాల్గవదిగా, ఇశ్రాయేలును షేతు వంశమువారితో అనుబంధపరచుటకు షేతు వంశమువారు కలిగియుండిన దీర్ఘాయువును కూడా మోషే ఉద్ఘాటించాడు. ఉదాహరణకు, షేతు వారసుడైన మెతూషెల బైబిలు చరిత్రలో అందరి కంటే ఎక్కువ కాలము జీవించాడని మనందరికీ తెలుసు. ఆది. 5:27 ప్రకారం, అతడు 969 సంవత్సరాలు జీవించాడు. షేతు వంశములో అనేకమంది ఇతరులు కూడా దీర్ఘకాలము జీవించారు. షేతు క్రమము వారు దీర్ఘాయువు గలవారని మోషే ఉద్ఘాటించుట ప్రాముఖ్యమైనది ఎందుకంటే, మోషే ధర్మశాస్త్రము సూచించుచునట్లు, వాగ్దాన దేశములో దీర్ఘాయువు కలిగియుండుట నమ్మకమైన ఇశ్రాయేలీయుల యొక్క లక్ష్యమైయుండేది. షేతు వారసుల యొక్క దీర్ఘాయువును గూర్చి సూచించుట ద్వారా, మోషే షేతు వంశమువారు మరియు ఇశ్రాయేలు మధ్య మరొక అనుబంధమును వెలికితీశాడు. తన సమకాలీన లోకమునకు బలమైన అనుబంధములను వెలికితీయుటకు ప్రాచీన చరిత్రలో మోషే ముందరి హింస మరియు విమోచన నిరీక్షణను గూర్చి వ్రాశాడు. కయీనును మరియు అతని వారసులను ఇశ్రాయేలును హింసించిన ఐగుప్తీయులతో గుర్తించాలి. హేబెలు, షేతు, మరియు షేతు వారసులను ఐగుప్తీయుల హింసను అనుభవించిన ఇశ్రాయేలీయులతో గుర్తించాలి. ఈ అనుబంధములు చరిత్రలోని ఈ భాగములో మోషే యొక్క ప్రణాళికకు కేంద్రముగా ఉన్నాయి.

ముందరి హింస మరియు నిరీక్షణను గూర్చిన తన నివేదికను మోషే ఎలా అమర్చాడో ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఇప్పుడు ఆది. 6:1-8ను మనము క్లుప్తంగా చూడాలి — తరువాతి హింస మరియు విమోచన నిరీక్షణ.

## తరువాతి హింస మరియు నిరీక్షణ

మోషే ఈ పురుషులను గూర్చి వర్ణించిన 6:4ను ముఖ్యముగా చూద్దాము:

> ఆ దినములలో నెఫీలీయులను వారు భూమి మీదనుండిరి; తరువాతను ఉండిరి. దేవుని కుమారులు నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారికి పిల్లలను కనిరి. పూర్వకాలమందు పేరు పొందిన శూరులు వీరే (ఆది. 6:4).

నెఫీలీయులు శూరులని, యుద్ధ నైపుణ్యముగలవారని మనము ఇంతకు ముందే చూశాము. అయితే నెఫీలీయులను గూర్చి మోషే ఒక ప్రాముఖ్యమైన వ్యాఖ్యను చేసిన విషయమును గమనించండి. నెఫీలీయులు భూమి మీద ప్రాచీన దినములలో “మరియు తరువాత కూడా” నివసించారని అతడు తెలియజేశాడు.

జలప్రళయము తరువాత కూడా నెఫీలీయుల యుద్ధవీరులు నివసించారు అని చెప్పుట ద్వారా, తాము ఆధునిక చరిత్రలో కూడా నెఫీలీయులను ఎదుర్కొన్నామని మోషే తన ఇశ్రాయేలీయ పాఠకులకు జ్ఞాపకము చేశాడు. నెఫీలీయులు అను పదము బైబిలులో కనిపించు మరొక స్థలము సంఖ్యా. 13:32-33. అక్కడ, కనానులోనికి మోషే పంపిన వేగులవారు అక్కడ నెఫీలీయులను చూచితిమి అని నివేదించారు. వారు ఈ మాటలు పలికారు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> **మేము సంచరించి చూచిన దేశము తన నివాసులను భక్షించు దేశము... అక్కడ ... నెఫీలీయులను చూచితిమి; మా దృష్టికి మేము మిడతలవలె ఉంటిమి, వారి దృష్టికిని అట్లే ఉంటిమనిరి (సంఖ్యా. 13:32-33).**

కనాను దేశము ఘోరమైన, హింసాత్మకమైన, భయంకరమైన స్థలమని, మరియు కనాను వాసులలో నెఫీలీయులు ఉన్నారని, వారు తమ హృదయాలలో భయమును కలిగించిన ఘోరమైన యుద్ధవీరులని అపనమ్మకస్తులైన వేగులవారు నివేదించారు. దురదృష్టవశాత్తు, మోషేను అనుసరించిన మొదటి తరమువారు దేవుని పిలుపును అనుసరించి దేశమును స్వాధీనపరచుకొనకుండా ఈ నివేదిక ఆటంకం కలిగించింది. ఈ అవిశ్వాసము ద్వారా దేవుడు ఎంతగా కోపించాడంటే, ఆ మొదటి తరమువారు మరణించి మరొక తరమువారు ఈ స్వాధీనపరచుకొను కార్యము కొరకు సిద్ధపరచబడు వరకు ఆయన ఇశ్రాయేలీయులను అరణ్యములో గురిలేకుండా సంచరించునట్లు చేశాడు. దీని వెలుగులో, ప్రాచీన చరిత్రలోని ఈ భాగము మరియు ఇశ్రాయేలు యొక్క అనుభవము మధ్య మోషే ఏ విధముగా ఒక బలమైన అనుబంధమును వెలికితీసాడో మనము అర్థము చేసుకోవచ్చు. తన ఇశ్రాయేలీయ పాఠకులు ఆదికాండము 6లో ఉన్న ప్రాచీన నెఫీలీయులను కనానులో ఉన్న భయంకరమైన నెఫీలీయుల యుద్ధవీరులతో గుర్తించాలని అతడు కోరాడు. ఈ విధంగా, ఆది. 6:1-8లో ఉన్న హింస మరియు విమోచన నిరీక్షణ కనానును స్వాధీనపరచుకొనునప్పుడు ఎదురైన హింసను గూర్చిన భయముతో సూటిగా మాట్లాడింది. ఆది. 4:1-6:8 యొక్క వాస్తవిక అర్థమును గూర్చి ఇప్పటి వరకు మనము చేసిన పరీక్షలో ప్రాచీన పాత్రలు ఇశ్రాయేలు యొక్క సమకాలీన అనుభవములోని ప్రజలతో ఏ విధముగా అనుబంధము కలిగియుండినవో మనము చూశాము. ఇప్పుడు మనము రెండవ ప్రశ్నను అడగాలి. ఇశ్రాయేలు ప్రజలు వాగ్దాన దేశము వైపునకు మోషేను వెంబడించుచుండగా వారి మీద ఈ అనుబంధములు ఏ విధమైన అంతర్భావములను కలిగియుండినవి?

## అంతర్భావములు

మోషే ఇశ్రాయేలుకు ఇచ్చిన సందేశము యొక్క కేంద్రమును అర్థము చేసుకొనుటకు, ఈ రచనలో రెండు సార్లు కనిపించు ఒక సామాన్య దృశ్యమును మనము గుర్తుంచుకోవాలి. ఆది. 4:1-6:8లో హింస మరియు విమోచన నిరీక్షణను గూర్చిన రెండు దృశ్యాలు ఉన్నట్లు మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు; 4:1-5:32 కయీను మరియు అతని వారసుల యొక్క హింస మీద దృష్టిపెడుతుంది. అయినను, నోవహు ద్వారా విమోచన కలుగుతుంది అని సూచించుటకు 5:29 మరియు 32 నోవహును గూర్చి ప్రస్తావిస్తాయి. ఇంచుమించు ఇదే విధముగా, ఆది. 6:1-8 దేవుని కుమారులు మరియు నెఫీలీయుల యొక్క హింసను గూర్చి నివేదించుచున్నట్లే, దేవుడు ఈ అపాయముల నుండి కూడా విమోచించగోరుచున్నాడు అని సూచించుటకు ఆది. 6:8 మరొకసారి నోవహును సూచిస్తుంది. మోషేను అనుసరించుచున్న ఇశ్రాయేలీయులకు, ఈ దృశ్యములు శుభవార్తగా అనిపించియుండవచ్చు. దేవుడు వారి కొరకు ఏమి చేశాడో మరియు ఆయన వారి కొరకు ఏమి చేయబోతున్నాడో ఈ దృశ్యములు వారికి బయలుపరచాయి. ఒక వైపున, కయీను వంశము వారి నుండి ఇశ్రాయేలీయుల పితరులను విమోచించుటకు దేవుడు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నోవహును ఉపయోగించుకున్నట్లే, ఐగుప్తీయుల నుండి ఇశ్రాయేలీయులను విమోచించుటకు దేవుడు అప్పటికే మోషేను వాడుకున్నాడు. మరొక వైపు, ప్రాచీన నెఫీలీయుల నుండి విమోచించుట కొరకు దేవుడు నోవహును వాడుకున్నట్లే, కనాను దేశములో నెఫీలీయుల అపాయమును వారు ఎదుర్కొనుచుండగా ఇశ్రాయేలీయులను విమోచించుటకు ఆయన మోషేను వాడుకొనబోతున్నాడు.

ఆది. 4:1-6:8 యొక్క నిర్మాణమును మరియు వాస్తవిక అర్థమును ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, మన ఆఖరి అంశమును ఇప్పుడు మనము చూడవలసియున్నది: ఆధునిక అనువర్తన. మోషే యొక్క ప్రాచీన చరిత్రలోని ఈ భాగమును మన ఆధునిక జీవితములకు ఏ విధంగా అనువర్తించుకోవాలని క్రొత్త నిబంధన బోధిస్తుంది?

## ఆధునిక అనువర్తన

మనము ఇంతకు ముందు చేసిన విధముగానే, క్రీస్తు రాజ్యము యొక్క మూడు స్థాయిల దృష్ట్యా ఈ అంశములను క్రొత్త నిబంధన ఏ విధంగా విశదీకరిస్తుందో చూద్దాము: మొదటిగా, క్రీస్తు మొదటిగా ఈ భూమి మీదికి వచ్చినప్పుడు ఆరంభమైన రాజ్యము; రెండవదిగా, సంఘ చరిత్ర అంతటా వ్యాపించిన రాజ్యము యొక్క కొనసాగింపు; మరియు మూడవదిగా, క్రీస్తు మహిమలో తిరిగివచ్చి, క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిని తీసుకొనివచ్చినప్పుడు జరుగు రాజ్యము యొక్క నెరవేర్పు. హింస మరియు విమోచన నేటి క్రైస్తవులకు ఏ విధంగా అనువర్తించబడతాయో పూర్తిగా అర్థము చేసుకొనుటకు క్రీస్తు రాజ్యములోని ఈ స్థాయిలను వేర్వేరుగా అధ్యయనం చేయాలి. రాజ్యము యొక్క ఆరంభములో హింస మరియు విమోచన నిరీక్షణను గూర్చిన ఉద్దేశములను మొదట చూద్దాము.

### ఆరంభము

క్రీస్తు యొక్క మొదటి రాకడలో రాజ్యము యొక్క ఆరంభము ప్రాచీన చరిత్రలోని హింసాత్మక లోకమును కనీసం రెండు విధాలుగా జ్ఞాపకం చేసుకుంటుంది: మొదటిగా, భూమి మీద ఉన్నప్పుడు యేసు అనుభవించిన హింసకు అనుబంధములను మనము చూస్తాము; మరియు రెండవదిగా, యేసు తన ప్రజల కొరకు తెచ్చిన విమోచనతో అనుబంధములను మనము కనుగొంటాము. తన మొదటి రాకడలో యేసు అనుభవించిన హింసను మొదట చూద్దాము.

#### హింస

యేసు ఈ లోకము ద్వారా అనేక విధాలుగా హింసించబడ్డాడని యేసు జీవితముతో సుపరిచితులైన ప్రతి ఒక్కరికి తెలుసు. ఆయన దీనులకు పరిచర్య చేయుచుండగా, వారి బాధను రోదనను ఆయన అనుభవించాడు. అయినను, క్రీస్తుకు విరోధముగా చేయబడిన హింస యొక్క ముగింపు సిలువ మరణములో కలిగింది అని క్రొత్త నిబంధన ద్వారా నిస్సందేహముగా మనకు తెలుసు. ఆ రోజులలో

మనుగడలో ఉండిన అత్యంత ఘోరమైన మరణములలో ఒకదానిని అనుభవించుట ద్వారా, వాస్తవానికి ప్రాచీన కాలములో నీతిమంతులు అనుభవించిన శ్రమల కంటే ఘోరమైన శ్రమలను యేసు అనుభవించాడు. దీని వెలుగులో క్రొత్త నిబంధన యేసు సిలువ మరణము ద్వారా పొందిన శ్రమలను ప్రాచీన కాలములో జరిగిన హింసతో, ముఖ్యముగా హేబెలు మరణముతో పోల్చుట ఆశ్చర్యము కలిగించదు. క్రీస్తు పాపరహితునిగా ఉండి కూడా దుష్టుల చేతులలో శ్రమలను అనుభవించాడని హెబ్రీ పత్రిక రచయితకు తెలుసు కాబట్టి, తన పత్రికలోని 12:23-24లో క్రీస్తు మరణమును హేబెలు యొక్క మరణముతో పోల్చాడు:

> పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును, క్రొత్తనిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును హేబెలుకంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరు వచ్చియున్నారు (హెబ్రీ. 12:23-24).

ఇక్కడ మోషే యొక్క ప్రాచీన చరిత్రకు ఆపాదన స్పష్టముగా ఉంది. క్రీస్తు ప్రోక్షించిన రక్తము హేబెలు రక్తము కంటే స్పష్టముగాను లేక గొప్పగాను మాట్లాడింది. అనగా, హేబెలు మరణము కంటే క్రీస్తు మరణము దేవుని దృష్టిలో మరింత ప్రాముఖ్యమైనదిగా ఉన్నది. యేసు మరణము ఒక సామాన్యమైన కార్యము కాదు. ఆయనయందు విశ్వాసముంచువారందరి కొరకు ఆయన శ్రమను అనుభవించాడు కాబట్టి ఆయన మరణము ప్రజల పాపముల కొరకు ప్రాయశ్చిత్తమును చెల్లించింది. కాని దీనిని మించి, క్రీస్తు మరణము దేవుని యొక్క నీతిగల ఉగ్రతను హేబెలు రక్తము చిందినప్పటి కంటే ఎక్కువగా రేపింది. దీని వెలుగులో, ప్రాచీన కాలములో హింసను గూర్చిన మోషే కథనమును మనము చదివినప్పుడు, వాస్తవిక ఇశ్రాయేలీయ పాఠకులకు మోషే ఈ అధ్యాయములను ఎందుకు వ్రాశాడు అను విషయమును గూర్చి మాత్రమే మనము ఆలోచించకూడదు. క్రొత్త నిబంధన దృష్టికోణం ప్రకారం, ప్రాచీన చరిత్రలో నీతిమంతుల మీద చేయబడిన హింస రాజ్యము యొక్క ఆరంభములో క్రీస్తు యొక్క శ్రమల కొరకు ఎదురుచూసింది అని కూడా మనము చూడాలి.

హింసతో నిండిన ప్రాచీన లోకము మరియు క్రీస్తు యొక్క శ్రమల మధ్య క్రొత్త నిబంధన ఏ విధముగా అనుబంధములను వెలికి తీస్తుందో మనము చూశాము కాబట్టి, ఆదికాండములోని ఈ భాగమును రాజ్యము యొక్క ఆరంభము ప్రభావితము చేయు రెండవ మార్గమును మనము చూడాలి. లోకములోనికి యేసు తెచ్చిన విమోచన నిరీక్షణలో కూడా ఒక ప్రాముఖ్యమైన సంబంధము కనిపిస్తుంది.

### విమోచన

యేసు తన బహిరంగ పరిచర్యలో ఎక్కువ భాగమును నిరీక్షణ సందేశమును — అనగా సువార్తను, ఆయనను వెంబడించువారికి ఒక దినాన జీవిత శ్రమలు తొలగిపోతాయను సందేశమును — ప్రకటిస్తూ గడిపాడు. యేసు ఈ సువార్త సందేశము పట్ల చూపిన నిబద్ధత ఆయన బోధనలలో కనిపిస్తుంది. అయితే కొండ మీద ప్రసంగములోని ఆరంభ ధన్య వచనములైన ధన్యతలలో ఈ విమోచన

సందేశము ఎంత స్పష్టముగా అగుపడుతుందో చూడండి. యేసు తన సుపరిచితమైన సందేశము యొక్క ఆరంభములో, మత్తయి 5:10-12లో ఈ మాటలను పలికాడు:

> నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది. నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును (మత్తయి 5:10-12).

దేవుడు తన ప్రజలను విడిచిపెట్టలేదు అను నిరీక్షణ సందేశమును తెచ్చుట యేసు యొక్క బోధనా పరిచర్యలోని కేంద్ర అంశములలో ఒకటి అని ధన్యతలు బయలుపరుస్తాయి. దేవుడు వారిని ఒక దినమున సమస్తమైన శ్రమల నుండి విమోచిస్తాడు అనే నిరీక్షణ కలిగియుండాలని యేసు తన అనుచరులను ప్రోత్సహించాడు. కాని యేసు విమోచన కొరకు నిరీక్షణను గూర్చిన శుభవార్తను కేవలం బోధించలేదు — తన మరణ పునరుత్థానము ద్వారా వాస్తవానికి తాను ప్రకటించిన విమోచనను ఆయన సాధించాడు. యేసు పరిపూర్ణమైన దావీదు కుమారుడు గనుక, ఆయన మరణము దేవుని ప్రజల యొక్క పాపముల కొరకు ప్రాయశ్చిత్తమును కలిగించింది. తనను అనుసరించువారు ఇక మరణమను ఉగ్రతను గూర్చి భయపడకుండా ఆయన మరణము పాపమునకు పరిహారము చెల్లించింది. హెబ్రీ 2:14-15 మనము చదువునట్లు, యేసు మరణించుట ద్వారా:

> ... మరణముయొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయనకూడ రక్తమాంసములలో పాలివాడాయెను (హెబ్రీ. 2:14-15).

కాబట్టి హింస మరియు విమోచన నిరీక్షణ అను అంశములు క్రీస్తులో రాజ్యము యొక్క ఆరంభమునకు అనువర్తించబడతాయి. ఇశ్రాయేలునకు పొంచియున్న అపాయములను జ్ఞాపకము చేయుటకు మరియు విమోచించుటకు దేవుని శక్తిని గూర్చి ఇశ్రాయేలుకు బోధించుటకు మోషే వ్రాసినట్లే, హింసను అనుభవించుటకు మరియు లోకములో దుష్టత్వము నుండి తన ప్రజలకు విమోచనను తెచ్చుటకు క్రీస్తు వచ్చాడని క్రొత్త నిబంధన బయలుపరుస్తుంది. యేసు యొక్క మొదటి రాకడను క్రొత్త నిబంధన ప్రాచీన చరిత్రతో అనుబంధపరచు కొన్ని మార్గములను ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ప్రాచీన చరిత్రలోని ఈ భాగమును క్రొత్త నిబంధన రాజ్యము యొక్క కొనసాగింపుతో, అనగా క్రీస్తు యొక్క మొదటి మరియు రెండవ రాకడలకు మధ్య కాలముతో ఎలా పోల్చుతుందో ఇప్పుడు చూద్దాము.

## కొనసాగింపు

రాజ్యము యొక్క కొనసాగింపు ఆది. 4:1-6:8లోని శీర్షికలను ఏ విధముగా ప్రస్తావిస్తుందో క్రొత్త నిబంధన కనీసం రెండు విధములుగా వివరిస్తుంది, మరియు ఈ వాక్య భాగమును క్రైస్తవ సంఘమునకు అన్వయించుచుండగా ఇవి సామాన్య మార్గదర్శకమును అందిస్తాయి. ఒక వైపున, దేవుని ప్రజలకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విరోధముగా కొనసాగు హింసను మనము ఊహించాలి అని క్రొత్త నిబంధన బోధిస్తుంది, మరొక వైపు, విమోచన నిమిత్తము క్రీస్తునందు కొనసాగు విశ్వాసము కలిగియుండుట ద్వారా ఈ కష్టములను ఓపికతో ఎదుర్కోవాలని మనము ప్రోత్సహించబడతాము. క్రీస్తు అనుచరులకు విరోధముగా హింసను మనము ఊహించాలి అను వాస్తవమును మొదట చూద్దాము.

### కొనసాగు హింస

తన అనుచరులు లోకములో ద్వేషమును హింసను అనుభవిస్తారని యేసు అనేక సందర్భములలో బోధించాడు. అయితే మత్తయి 23:34-35లో, ఈ శ్రమలు ప్రాచీన లోకములో నీతిమంతులు అనుభవించిన శ్రమలతో ముడిపడియున్నాయని యేసు స్వయంగా తెలియపరచాడు. యేసు పరిసయ్యులతో ఈ మాటలు పలికాడు:

> అందుచేత ఇదిగో నేను మీ యొద్దకు ప్రవక్తలను జ్ఞానులను శాస్త్రులను పంపుచున్నాను; మీరు వారిలో కొందరిని చంపి సిలువవేయుదురు, కొందరిని మీ సమాజమందిరములలో కొరడాలతొ కొట్టి, పట్టణమునుండి పట్టణమునకు తరుముదురు. నీతిమంతుడైన హేబెలు రక్తము మొదలుకొని బలిపీఠమునకును, దేవాలయమునకును మధ్య మీరు చంపిన బరకీయ కుమారుడగు జెకర్యా రక్తము వరకు భూమిమీద చిందింపబడిన నీతిమంతుల రక్తమంతయు మీ మీదికి వచ్చును (మత్తయి 23:34-35).

తాను తన అనుచరులను లోకములోనికి పంపినప్పుడు, వారు ఘోరముగా హింసించబడతారని యేసు ప్రవచించుచున్నాడు. అయితే యేసు ఈ ప్రవచనమును ప్రాచీన చరిత్రతో కలిపిన విధానమును గమనించండి. తన అనుచరుల మీదికి వచ్చు హింస కయీను హతమార్చిన నీతిమంతుడైన హేబెలు యొక్క రక్తము మొదలుకొని ఒక హింసా పద్ధతిని కొనసాగించుచున్నదని ఆయన చెప్పాడు.

### కొనసాగు విశ్వాసము

రాజ్యము యొక్క కొనసాగింపులో క్రీస్తు అనుచరులు ఎల్లప్పుడు హింసను అనుభవిస్తారు అని మనము గుర్తించినప్పుడు, క్రీస్తునందు విశ్వాసమును కొనసాగించుట యొక్క ప్రాముఖ్యతను కూడా మనం చూడగలము. హెబ్రీ పత్రిక రచయిత తన పత్రిక యొక్క 11వ అధ్యాయములో ఈ విషయమును గూర్చి మాట్లాడాడు. 11:4లో మనము ఈ మాటలను చదువుతాము.

> విశ్వాసమునుబట్టి హేబెలు కయీనుకంటె శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను. దేవుడతని అర్పణలనుగూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు అతడు ఆ విశ్వాసమునుబట్టి నీతిమంతుడని సాక్ష్యము పొందెను. అతడు మృతినొందియు ఆ విశ్వాసముద్వారా మాటలాడుచున్నాడు (హెబ్రీ. 11:4).

యుగములన్నిటిలోని క్రీస్తు అనుచరులు హేబెలు యొక్క ఉదాహరణను అనుసరించాలనేది ఈ వాక్య భాగము యొక్క ముఖ్య ఆలోచన అయ్యున్నది. హేబెలు యొక్క నీతి దుష్టుడైన తన సహోదరుని

నుండి అతనికి అపాయమును కొనితెచ్చినప్పటికీ, మన దినములలోని విశ్వాసుల కొరకు హేబెలు నమ్మకత్వమునకు మాదిరిగా ఉన్నాడు. కాబట్టి ప్రాచీన చరిత్రలోని హింస మరియు విమోచన అను శీర్షికలు రాజ్యము యొక్క కొనసాగింపులోని క్రీస్తు అనుచరులకు కూడా అన్వయించబడతాయి అని మనము చూడవచ్చు. ఒక వైపున, మన యుగములో వ్యతిరేకతను హింసను అనుభవించుటకు మనము సిద్ధముగా ఉండాలి. కాని మరొక వైపు, ఈ కష్ట సమయములను మనము సహించుచుండగా, మనము నమ్మకముగా ఉంటేనే మనము జయించగలుగుతాము, మరియు ఒక దినమున క్రీస్తు మనలను విమోచిస్తాడు అనే నిరీక్షణ కలిగియుంటాము.

రాజ్యము యొక్క ఆరంభము మరియు కొనసాగింపులో హింస మరియు విమోచన అను శీర్షికలు ఏ విధంగా అమర్చబడతాయో చూశాము కాబట్టి, క్రీస్తు రాజ్యము యొక్క ఆఖరి ఘట్టము వైపుకు, అనగా ఆయన రెండవ రాకడ వైపుకు మన దృష్టిని మళ్ళించాలి.

## నెరవేర్పు

సులువుగా చెబితే, క్రీస్తు తిరిగివచ్చినప్పుడు, దేవుని ప్రజలకు విరోధముగా చేయబడు హింసకు ముగింపును మనము చూస్తామని మరియు ఒక నిత్య ఆశీర్వాదము ఉన్న లోకములోనికి అంతిమ విమోచనను అనుభవిస్తామని క్రొత్త నిబంధన బోధిస్తుంది.

### హింసకు ముగింపు

నెరవేర్పును గూర్చిన క్రొత్త నిబంధన బోధనలో హింసకు ముగింపు కేంద్ర బిందువైయున్నది. క్రీస్తు తిరిగివచ్చినప్పుడు, ఆయన సృష్టిని పూర్తిగా నూతనపరుస్తాడు, దానిలో హింస ఉండదు. క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు దేవుని రాజ్యము ఎలా ఉంటుందో అని ప్రకటన 21:1-5 వచనాలలో యోహాను ఈ క్రింది విధంగా వర్ణిస్తున్నాడు:

> అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను... ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించి పోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని. అప్పుడు సింహాసనాసీనుడైయున్నవాడు ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను (ప్రకటన 21:1-5).

### అంతిమ విమోచన

అయితే అదే సమయములో, క్రీస్తు రాజ్యము యొక్క నెరవేర్పు కేవలం హింసను మాత్రమే ముగింపుకు తీసుకొనిరాదు. ఆయన తిరిగివచ్చునప్పుడు, తన ప్రజలకు ఆయన అంతములేని జీవితమును సమాధానమును అనుగ్రహిస్తాడు. మన విమోచన సంపూర్ణముగా నెరవేరుతుంది. ప్రకటన 22:1-2లో మన అంతిమ విమోచనను గూర్చి ఈ వివరణను మనము చదువుతాము:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజలముల నది దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనమునొద్దనుండి ఆ పట్టణపు రాజవీధిమధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షముండెను; అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును (ప్రకటన 22:1-2).**

క్రీస్తు యొక్క రెండవ రాకడలో అంతిమ విమోచనను గూర్చిన నిరీక్షణ క్రొత్త నిబంధన అంతటా కనిపిస్తుంది. అది క్రైస్తవ నమ్మకము యొక్క శిఖరమును వ్యక్తపరుస్తుంది. ఈ లోకములోని శ్రమలు, సమస్యలు సమసిపోయి రానున్న లోకము యొక్క జీవమునిచ్చు అద్భుతముల కొరకు మనము ఎదురుచూచుచున్నాము. శ్రమలకు బదులుగా ఆనందము కలుగుతుంది. సంఘర్షణకు బదులుగా జయము కలుగుతుంది. మరణమునకు బదులుగా నిత్య జీవము కలుగుతుంది. కనానునకు ప్రయాణమును కొనసాగించాలని ఇశ్రాయేలును ప్రోత్సహించుటకు మోషే ప్రాచీన లోకములోని హింసను గూర్చి వ్రాసినట్లే, నెరవేర్పులో రానున్న నూతన లోకము కొరకు ఆశతో ఎదురుచూడమని క్రొత్త నిబంధన మనకు బోధిస్తుందని మనము చూస్తాము. క్రీస్తు తిరిగివచ్చినప్పుడు, ఆయనను నమ్మినవారంతా హింసకు ముగింపును చూస్తారు, మరియు వారు నిత్యమైన రక్షణ లోకములోనికి పూర్ణమైన మహిమకరమైన విమోచనను పొందుకుంటారు.

## ముగింపు

ఈ పాఠంలో ఆది. 4:1-6:8లో వర్ణించబడిన ప్రాచీన లోకములోని హింసను గూర్చిన అనేక కోణములను మనము చూశాము. ఆదికాండములోని ఈ భాగము యొక్క నిర్మాణమును మనము గుర్తించాము. కనాను ప్రయాణములో తనను వెంబడించిన ఇశ్రాయేలీయులను ప్రోత్సహించుటకు మోషే ఈ రచనలను వ్రాశాడని కూడా మనము చూశాము. మరియు క్రైస్తవులుగా మనము ప్రాచీన చరిత్రలోని ఈ భాగమును మన క్రొత్త నిబంధన విశ్వాసమునకు అనువర్తించాలని కూడా మనము నేర్చుకున్నాము. మోషే ఈ భాగమును ఇశ్రాయేలుకు వాస్తవముగా వ్రాసిన విధానములో దీనిని మనము చూసినప్పుడు, ఇది కేవలం గతమును గూర్చిన ఒక నివేదిక మాత్రమే అవ్వదు. బదులుగా, ప్రాచీన లోకములో దేవుడు హింస నుండి విమోచించిన విధముగానే, తరువాత మోషే దినములలో ఇశ్రాయేలును విమోచించిన విధముగానే, క్రీస్తు ఒకదినమున ఈ హింసాత్మకమైన లోకము నుండి మనలను విమోచిస్తాడు అనే ఉన్నతమైన నిరీక్షణను కలిగియుండవచ్చు అని కూడా మనము చూడవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.